ఆదాయ వ్యయాలు

[కథ]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

రాయంకాలం అయిదుగంటలవుతూ ఉండగా పాసింజరు జెజనాపు చేరింది. జెజనాపులో అర్జంటుపని ఉన్నట్లే ఆదినారాయణ తొందరపడుచూ చంకన బండి దిగాడు.

"యుద్ధం ధర్మమూ అని, అయిదుగంటలు అవుతున్నా ఇంకా నాలుగ్గుళ్లపొద్దుంది... ప్రభవపాసింజరు తటుకూ-తటుకూమంటూ గాల్నించి ఘంటన్నర నడిచింది. ఎక్స్‌ప్రెస్సులో రావటానికి టిక్కెట్లిచ్చి చావయి — నూరుమైళ్లు దాటి ప్రయాణిస్తే ప్ప...అబ్బ! రైలునిండా జనమే. స్టేషనంతా మనుషులయయం. ప్రయాణం తగ్గించమని కార్యకర్తలవాళ్లు వేడుకుంటున్నందుకోసమే ఇంత మంచి వేలంపెరిగా రైళ్లెక్కితిరుగుతున్నారు బియ్యాన్నిస్తా ముప్పైరూపాయలైతే తిరక్కుండా పనిస్తారూ?" అనుకుంటూ ఆదినారాయణ రైలుబ్రిడ్జీ ఎక్కి దిగాడు.

"రిక్షా చేసుకోండి యూ" అని రిక్షావాడు సలహా యిచ్చాడు.

"అవుట్లే, సత్యనారాయణపురానికి కేంతీసుకుంటావు?" అన్నాడాదినారాయణ.

"శానాలెక్కువేది మరి. పాల్డబ్బు లిప్పించండి"

"ఇంకా నయం. అసలే ఇదిగా ఉంటేను. ఓబేడిస్తా, కట్టు"

"అబ్బో! సహానికి సహం చేశారే! నాపల్లగాదు."

"నువ్వూరికేనవ పెట్టకు. ఏదో అడిగావు-ఇంతో అర్థణా చేసుకో."

"ప్రత్తిపాడుపుర మేకుండదీ, ఎంత లెక్కుండదీ మాస్తే, మీరే 'ఇదరలా' అనిపాల్డబ్బులిచ్చేస్తారు."

"నా కిన్నిమాటలు పనికిరావు. రెణ్ణొల్లర చేసుకుని దబ్బున పద. నాకూ అవతల చచ్చినంతపనుంది."

"సరే, ఓఅర్థణాడబ్బులిచ్చి మూణాల్ల రిప్పించండి."

"నన్ను చంపకు. నడిచైనా పోతాను. నీతోనే లక్షకాలతేపయింది. చాల్లే" అంటూ ఆదినారాయణ దారి పుచ్చుకున్నాడు.

"ఓపంతులుగారూ! యెల్లమాకండి ... ఆకరిమాట, మూణా లిచ్చెయ్యండి...ఊఁ! ఎక్కండి...నాకెం పొయ్యేగాలవో, ఈ యిదంగా రేటుకు తగ్గించి చస్తాఉన్నా. రోజల్లా బండిషికినా పాల్డబ్బు లుపయోగాయె. ఈకాడికి మూటలు మోస్తే మేలనిపిస్తా వుండె," అనుకుంటూ రిక్షావాడు ఆదినారాయణను బండిలో కూచోబెట్టి లాగటం మొదలుబెట్టాడు.

"ఏం? రిక్షాబట్లు బొత్తిగా గిట్టుబాటుగా లేవాయేం?" అన్నాడాదినారాయణ.

"ఏంగిట్టుబాటో, అయ్యా. రోజు కెనిమిదణాలు అద్దెకింనే నంజుతా ఉండారు. మిగిలేది గంజినీళ్లకే చాలదాయె."

"అయ్యో, పాపం! రోజు కెనిమిదణాలు రిక్షా అద్దెమిటే? మీరంతా సమ్మెకట్టి ఏ పాపలాకో రేటు దించండి. లేకపోతే మీ గతి తే. ఇదే మెడ్రాసయితేనా—?"

"ఆఁ! సమ్మెకూడ బడుద్దిలెండి. ఓపికోడు కలిస్తేగదా? కొట్టిస్తా. నాబోటియువదనా కూలి రేటు దించకుండా ఉంటే అదేశాన..."

"ఇదుగో, మూగూ. నువు కొంచెం తొరగా పోతే మంచిది. ఎంగుకంటే నా కింకాశానామంది."

"ఎచ్చేశాంలెండి. మీరు దిగేయిల్లేడా?"

"ఎదుగో, ఆ కనపడేనాకిలియుం దాను... ఇద నీ డబ్బులు."

"ఇంకా అరదణా ఇప్పించండి. సత్తెప్పెమానవంగా జెబుతుండా. పాల్డబ్బులసుత్తెగ్గాచి ఎవుసూ రిక్షాకట్టడీసకు. శాస్లెక్కుండది."

"అదే మీరిక్షావాళ్లదగ్గె గుండే జబ్బు. అన్నగూటమీగుండెరు."

"ఏదో, పొద్దుగాల్నుంచీ గొట్టిబాడిగ దొరక్క పోయిజారి మూణాలన్నాగాని—"

"సరిలే, ఇప్పించేవో తీసుకుపో."

* * *

"ఏదమ్మా, పొద్దునా? ఎట్లాఉన్నాడు?" అన్నాడాదినారాయణ.

"ఏముంటుంటం, నాయనా? ఎట్లాఉండాలో అట్లా ఉన్నాం. మీ అన్నయ్య కింకా ఒంటో బాగం చిక్కలేదు. జబ్బులో పచ్చి మూణ్ణన్నా మాడకపోతిగా! బతుకుతారనుకున్నామా? ఆ ఉద్యోగం కాస్తా పోయిందీ. ఊరంతా బాకీలే! పచ్చళ్లతోతిన్నామో, పస్తేపడుకున్నామో విచారించినవాళ్లు లేరుకదా! పచ్చపచ్చగా ఉన్నప్పుడే బంధువులుగాని ఆపత్కాలంలో ఆదుకునే జవరు నాయనా?"

"అయ్యో, పాపం! నాకు తెలీదమ్మా. పొదనా. తెలిస్తే ఏదన్నాసహాయం తప్పకుండా చేసేవాణ్ణే. భాగ్యమా? ఎంత డబ్బొచ్చిస్తున్నదో ఎంతపోతున్నదో!"

"అదృష్టవంతులు మీకే-, నాయనా? ఏజన్మలోనో పెట్టిపుట్టారు. సుఖపడుతున్నారు. మే మేజన్మలో చేసుకున్నామో ఇప్పు డనుభవిస్తున్నాం."

"అ కేంటుటలే!—"

"ఏంపనిమీద వచ్చావో, పోడనాని కిక్కడే ఉండు"

"తీరులే. నేను మళ్లీ ఈబండికే ఇంటికెళ్లాలి. అది కనిపెట్టుకుని ఉంటుంది. నా కింకా బోలెడంతపని ఉంది. మళ్లీ నాలుగైదురోజుల్లో ఎట్లాగూ రావాల్సే...ఇంతేకూ అన్నయ్యను చూడటం పన్లేదే. ఎటెళ్లాడూ?"

"అట్టా పొద్దుగాకా నడిచివస్తానని ఇప్పుడే వెళ్లాడు."

"ఇంకేం? నే వచ్చేవరకునాన్నే."

* * *

ఆదినారాయణ అక్కడ బయల్దేరి ప్లీడరుగారింటికెళ్లాడు. ప్లీడరుగారు ఏలూరు వెళ్లారనీ రాత్రిమెయిల్లో వస్తారనీ తెలిసింది.

"అయితే, ఏవండీ? ఇక్కడ వియ్యాలవారి ఎట్లా ఉంది?" అన్నాడాదినారాయణ ప్లీడరుగారి తండ్రిగారితో.

"ఇరవైకొమ్మిదీ, ముప్పయ్యూనూ!"

"అంతటా ఓటిగానే తగలబడుతున్నది. ఈ యుద్ధం, మాశారూ, ఒకరోట్టుండి ఒకచోట్ల లేదటానికి లేదు. అంతా పాపం పంకి బద్దలవుతున్నది లెండి. జవకుయం కావలిసిందే. తప్పారాగాని పాపకుయం కాదు."

"ఏం పాపకుయమో! యుద్ధం వచ్చాకే పాపం పెరిగిపోతోంది. దగాఖోర్లంతా బాగపిపోతున్నారు. ధరలు మండిపోతున్నాయి. జనం అల్లాడిపోతున్నారు."

"యథార్థం అన్నారు. కోర్టులన్నీ పాడుబడిపోయినై. అసలు క్లయింటంటూ ఏవండీ? నలకు పెయ్యి సునాయాసంగా సంపాదించిన పూవూరి రామ్మూర్తిగారు ఈసంవత్సరం పద్దెనిమిదొందలమీద ఇన్‌కంటాక్సు కట్టాడు!... మేలువేళకు వచ్చి ప్లీడరుగారికి కనిపించి పోతా!"

* * *

"ఏంరా, కేశవులూ, ఎక్కడికో బయల్దేరుతున్నావే?"

"అట్లా స్టేషన్దాకా. ఎప్పుడు రాక?"

"ఈసాయంకాలమే వచ్చాలే. ఎట్లా ఉంది వ్యాపారం?"

"వ్యాపారానికేం? దివ్యంగా ఉంది. ఈ యుద్ధం మనం బాగుపట్టాని కొచ్చిం దనుకోవలిందే నిరుడీరోజుల్లోకూడా మాభాగస్తుడు పరకమ్మెయ్యమేని పోరుతూ వచ్చాడు. కాస్త ఉండిరా అని వాణ్ణి అణిచిపెడుతూ వచ్చా. చూ డెంతలాభించిందో! వ్యాపారంపడితే లాభంలో నేను మూడొంతులు తీసుకుని, మావాడికి ఒక వొంతియ్యొచ్చు. కాని మన కన్యాయం దేనికి? నేను వాడికి సహం లాభం ఇచ్చేస్తున్నా. ఏమంటా?"

"కాదూమరీ? కాస్త వ్యవహారం మూట్లాడదామనుకున్నాగాని, కళగానిచేళ్లొచ్చాక!"

"కళకే వచ్చావుగా? స్టేషనుకు పోదాం పదా."

"పనటానికేంగాని, ప్రతిపాకీ నువ్వే డబ్బిచ్చుకుంటావే. ఎట్లా చావను?"

"పోనీ—"

"నేనే ఇచ్చుకుందా మంటేనేమో మన దగ్గిర సమయానికి సంచీ సింకుకుంటుందాయె. ఈదిక్కుమాలిన ప్రయాణం కీ కాకుండా నేనూడా ఏన్యాయమో చేసుకుంటే ఎంతబాగుండేది?"

"నీదా, పెద్దమడ్డు! ఎట్లా పొస్తుందో, ఎట్లా పోతుంది!"

"నీకేంరా? ఏజన్మలోనో పెట్టిపుట్టావ్! పద అయితే!"

* * *

ఆదినారాయణ హోటల్లో భోంచేసినాడు. అయిదణాలతో పోయింది. తనపెత్తల్లికొడుకుగారింట భోజనానికున్నట్టయితే ఎంతమంచి అయిదురూపాయలైనా వాళ్లకు చేబదులిచ్చుకోవలిసొచ్చేది... కేశవులుగాడి పెద్దిర డబ్బు మూలుసుకున్నాడు. స్పెన్సరువాళ్లకు ఓపదిరూపాయలనో టెచ్చుకున్నాడు. తనకింద అయిదురూపాయలు ఖర్చుచేశాడు. 'నాకు విస్కీవద్దులే, ఆ అయిదురూపాయలూ ఇచ్చెయ్' అంటే చచ్చినా ఇవ్వడు కేశవులు. సరే, ఇక్కడికిదే దక్కుడ!... ఈఆస్థిలో ప్లీడరుగారి దర్శనం చేసుకోవటం భాగ్యం కాదు. కనక వెళ్లనారేదాకా వాళ్లనుంచనే నడుంవాల్చే అవకాశంలేదు. మరి ఈరాత్రి ఎక్కడ గడపటం? కేశవులుగారింటికేగా లేదే? "మావాళ్లింటికి పోలేదంటే!" అని అనుకుంటాడు... కాకపోయినా వాడికి తెగని భయం — వాడికెళ్లాన్ని ఎవరెత్తుకు పోతారో అని! చాలా అందగత్తెలేమో! ప్రపంచంలో ఉండే అందగత్తెలంతా ఎవరి పెళ్లాలో అవుతారు. అందగత్తె అనగానే భోగందే దక్కదు. ఎవడో పట్టేస్తాడు!... రంగనాయకి ఇంటికి పోతేనే? అని చిలుం వదులుతున్నది...సినిమాకు పోతేనే!

కళామందిరంలో ఏదో కొత్త తెలుగు బొమ్మ ఆడుతున్నది. హాలుమంగు జనంతోనుకు చస్తున్నారు. ఈ దిక్కుమాలిన యుద్ధమే ఈసినిమాల వేలంపెరిగి కారణం. లేకపోతే ప్రతి చచ్చు సినిమాకూ ఇంతేసి జనమా? తీరా మాస్తే ఒక్కపిక్చరులోనూ మేంపాయే ఉండేమా! ... ఇక్కడ ఏ పెద్దటిక్కట్లో కొని ఒంటిగంటనించీ బాగారం చేసే కంటె ఆరంగనాయకింటికిపోతేనే మేలూ!—దరిద్రముండ!

* * *

"ఏమే, రంగసానీ? బానున్నావా?"

"వస్తుపోచ్చా? ఈ మద్దె, కనిపించటం లేదదనడిగినే, 'పాయినాడుగా!' అన్నారే. అన్నీ వొట్టిశేనా?"

"నీకేశావులే! నాకు సద్దరొస్తున్నది. పక్కమీదికి కాస్త చలవరుప్పటి తీసి మరీ వెయ్యి. ఆదేత్తోనే కాస్త దిళ్లగలీబులుకూడా మార్చు"

"అట్టానే! చాకల్చిచ్చిపోడొచ్చిచావలా! యిప్పట్నుంచీ ఉన్నపక్కమీద పడుకో. లేకపోతే అట్టానే గాంధీనగరం పో. అదే సద్దులే చలవరుప్పట్లు!"

"గాంధీనగరంవేపటికి? నీ తలకాయా?"

"నేనెరగనట్టా? నాకాడ దాస్తావేం?"

"నా పెళ్లాం నన్నింత అరుపు చెయ్యారు, నీ పీ డేమిటంటా!"

"నీపెళ్లాం అరుపుచేస్తే మా బాగానే ఉండేవాడివిగా అది లేకపోతేనే కారెక్కి తిరుగుతుండావు. ఆరమామణిముండకి పోతికుమ్మపు నెల్లింగాచావటగాగా? అంతేలే! మా జాతి కక్కుకరంపుంటే ప్రేతిదచ్చినా మానూ దీనివల్లే చేసిపోతాడు"

"ను పక్కడికి మామంచిముండ నైనట్టు"

"నామంచి నువ్వెరగవంటలే! ముందు సంచీ యిప్పిడ బేబ్బుంటో మాపియ్!"

"నీబొందా, నాబొందానూ! అయిదు రూపాయ లనైనా!"

"సాలవే! ఎట్టనచ్చా?"

"దీనికి చాలదంటాళ్లే?"

"రే పా కోరిటాయి నొచ్చి నాగొంతు మీద కూసుంటాణ్లే!"

"ఇంకొంచెం నాజూగ్గా కూచోబెట్టి నువే వాణ్ణి గొరికి పంపించు!"

"ఫా! కొకివిపచ్చినమాటలూ నువూ నూ! సంచీ యిప్పవే?"

* * *

మర్నాడాదినారాయణ తిరుగుబండిలో ఎక్కికూచున్నాడు. అతని అంతరాత్మ అతన్ని నిలదీసి క్రాసుపరీక్ష చేస్తున్నది.

రంగనాయకిముండ తిట్టాలిసిన తిట్లన్నీ తిట్టి, బతిమాలి, వగలుచేసి, ఆఖరుకు కళ్లనీళ్లు పెట్టుకుని, ఎట్లాగయితేనేం, పదిరూపాయలనోటు వొలిచుకుంది. తను అయిదురూపాయలకోసం వెనక్కుతీసాడుగాని తన పెత్తల్లికొడుకుగారింటో మకాంచేసి ఉంటే ఈపదిరూపాయలుఖర్చు తప్పేది. వాళ్లకూ కష్టసమయంలో సహాయంచేసినవాడవుతేవాడు. కలకాలం చెప్పుకు నేటంద్రు కుండేది. లేదూ, ఆకేశవులు వెంట వెళ్లి అతనుకు తాళ్లకట్టాయినా బాగుండేది. గాన్లే ఆప్లీడరుగార్ని కలుసుకుని, ఆయనతో వ్యవహారం కాస్తా అప్పుడే తేల్చుకుని, తెల్లవారితే కాకాకక్కడే పడుకుని ఉదయంబండిలోనే కొంపచేరుకునే వీలుండేది. ఈ ఖర్చూ తప్పేది...ఖర్చయితే అయింది. ఫలందక్కిన్నూ ఉంటే! అదీ కాలేదు. తను తెచ్చిన కాగితాలు నాలుగూ చూసి ప్లీడరుగారు కేసు చేసి లాభం లేదన్నాడు. అంతేకాదు ఖర్చు వొట్టిపండగ. ఇదిరూపాయలు!...పాపఫలం! అంటుకే పెద్దలు సన్మార్గాన సంచరించమన్నారు. సందేహం మేమిటి?...

ఇప్పటికన్నా మించిపోయిం దేముందీ? కోర్టుకెక్కి లాభం లేదన్నారని ఆబసవయ్యతో అనటం దేనికీ? కేసు చూస్తానన్నారంటే ఆబసవయ్య పాతికోపరకో రాలుస్తాడు. అట్లా అయితేగాని అయినఖర్చు కలిసిరాదు ...మొదట్లో బసవయ్య ఎంతపురెక్కించినా పేడకడి జారినట్టు జారుతూవచ్చాడు గాని, ఈమధ్య కాస్త పదునెక్కాడు. వాడికి తరవాత ఎప్పుడో చావుకబురు చల్లగా చెప్పొచ్చు...

ఆదినారాయణ సిగ్గుపడ్డాడు. కిటికీలోనించి బయటికి తొంగిచూశాడు. ప్రపంచమంతా ప్రశాంతంగా ఉంది. ఎక్కడో యుద్ధం జరుగుతున్నదిట మనకేం? మనకేం భయం లేదు. భగవంతుడిదయవల్ల మనకేకం ఎప్పటికీ ఇట్లాగే ఉంటుంది... కేశవులుధర్మానికి ఇంతకాలానికి మళ్లీ నిన్నకాస్తమంచిపరుగు మళ్లీ జిహ్వపు తగిలింది... రంగనాయకికూడా ఎట్లా అయినా బోగంవాళ్లల్లో తప్పబుట్టిందనే చెప్పాలి. దానినోరు చెడ్డదన్నమాటేగాని, దానికి హృదయం ఉంది...బసవయ్య చాలా మంచిళ్లయిటు...చాలా డబ్బు...మంచిహృదయం... భలేపరుగు...

ఆదినారాయణ అంతరాత్మ నిశ్చింతగా నిద్రపోతున్నది. ఆదినారాయణకూడా చల్లగాలి కట్లా కన్నుమూశాడు.

రాజకీయ ఖైదీల విడుదల

రాజప్రతినిధి కొత్త కార్యవర్గమువారు వెంటనే రాజకీయఖైదీల విడుదల సమస్యనాపాష్కరించెదరనీ, గవర్నరుగారు పదవులలో ఖాళీ లేర్పడినపుడు భారతీయులే నియమింపబడెదరనీ వ్యాసించిన వార్తలను గురించి రాయిటరు విలేకరి పెద్దపెద్ద అధికారులను విచారించగా అట్టివార్తకు ఏవిధమైన విలువా ఇవ్వరాదని యాధికారికంగా తెలియవచ్చింది.

ఏరియల్' వేయడం ఎలాగు?

శ్రీ భట్టిప్రోలు శ్రీరాములు

ప్రతి రేడియోసెట్టుకు ఏరియల్ (Aerial) యర్త్ (Earth) అవసరము. ఎంతమంచి సెన్‌సిటివు రేడియో అయినా మంచి ఏరియల్, యర్త్ లేనియెడల దాని యొక్క నిజగ్రహణశక్తి మటుమాయమగును. కనుక రేడియోగల ప్రతివారు ఈ దిగువనిచ్చిన యములను గమనించి శ్రద్ధగా ఏరియల్ యర్త్ వేసిన వారి రేడియో ఇదివరకుకన్న ఎన్నో రెట్లు మంచి దనిపించును.

ఏరియల్ చేయుటకు ముఖ్యముగా గమనించవలసిన విషయములు.

(1) ఏరియల్ పొడుగు, ఎత్తు, లేడిన్ (Ladin), దిక్కు, పరిసరములు.

పొడుగు

ఏరియల్ సామాన్యముగా 100 అడుగులు వుండిన బాగావుండునని వచ్చును. కాని అంత పొడుపు వుండుటవల్ల అవసరపుశబ్దములు (కరకర, పటపట) ఎక్కువగా గ్రహించును. అందువల్ల సాధ్యమైనంతవరకు 30 లేక 25 అడుగులకన్న ఎక్కువగా నుండరాదు. మీడియంవేవు 200 to 550 Meters లోగా వున్న రేడియోస్టేషనలు బాగా వచ్చును. కాని షార్టువేవు స్టేషనులకు 20 లేక 40 అడుగులకన్న ఎక్కువగా నుండరాదు. అందువల్ల షార్టువేవు (రెండూ మీడియంవేవు) బాగా రావలెనన్న 35 అడుగుపొడవు చాలును.

ఎత్తు

పైజెప్పినట్లు ఏరియల్‌యొక్క గ్రహణశక్తి పొడుపు పెంచి, ఎక్కువచేయుటకన్న "ఎత్తు" గా వేసినయెడల ప్రయోజనము కలదు. 30 అడుగులు ఏరియల్ పొడిగించుటకన్న 15 అడుగులు ఎత్తుగా వేయుట మంచిది. ముఖ్యముగా ఏరియల్‌యొక్క Efficiency ఎత్తుమీద ఆధారపడియుండునుగాని, పొడవుమీద గాదు. సామాన్యముగా 30 లేక 40 అడుగులు ఎత్తువుండుట మంచిది. ఎత్తు నిర్ణయించుటలో ముఖ్యముగా దగ్గరగానున్న Earth point నుంచి అని జ్ఞాపకము వుంచుకొనవలెను. మీడియం 30 అడుగులు ఎత్తు వున్నదనుకొనుము. దానిమీద 15 అడుగులవాసములు కట్టి ఏరియల్ వేసిన యెడల, మీ ఏరియల్ 45 అడుగులుఎత్తు అనుకొనుట పొరపాటు. ఎందుచేత నవగా, మీడాబా ఏరియల్‌కు Nearest Earth దానిమీద 15 అడుగులే గుణమిచ్చు "ఎత్తు". కనుక Nearest Eearth point కు ఎంత ఎత్తుగా ఏరియల్ వేయకలుగుదురో అంత మంచిది.

(3) లేడిన్ :

అనగా ఎత్తుగా వేసిన ఏరియల్‌నుండి రేడియోసెట్టుకు తగిలించు Connecting తీగను లీడిన్ అంటారు. ఈ లీడిన్‌కూడా ఎంత కురచగా వేసిన అంతేమంచిది. ఏరియల్ పొడుగు, లీడెన్ పొడుగుచేర్చి 75 అడుగులకన్న ఎక్కువగా వుండరాదు. లీడిన్ రేడియోసెట్టు తెచ్చునప్పుడు, సరాసరి తిన్నగా వంకరలు తిప్పకుండా లేవలయును. లీడిన్, గోడకుగాని, చూరులకుగాని ఇతరసామానులకుగాని (ఇనుపసామానులు పైపులు మొదలగునవి) అంటుకునిరాకూడదు. లీడిన్ 1 అడుగు దూరముగా గోడకు వుంచవలెను. అట్లు వుంచుటకు Insulators ఉపయోగించవలెను. లీడిన్ తీగ ఎప్పుడును Rubber Insulated దైవుండవలెను. కిటికీలగుండా లీడిన్ తెచ్చునప్పుడు కిటికీకిరంగ్రమునేసి దానిలో Porcelaim లేక Ebonite tube పెట్టి Insulate చేసి తేవలయును.

మీకు ముఖ్యముగా గమనింపవలసినది. "Electrical Interference". లీడిన్ వీట్ని ఎక్కువగా గ్రహించును. అసలు ఏరియల్‌కు అంటూర్లు Electric Wires, Telephone, Telegraph Wires కు సాధ్యమైనంత దూరములో నుండవలెను. వీలుగా నున్న అవి వున్నప్రక్కగా లీడిన్ తీసుకొనిపోవుట మానవలెను, పొట్టుకూడా సాధ్యమైనంత దూరముగా నుంచవలెను.

ఏరియల్ తీగ అతుకు కుండా పక్క తీగలోనుంచే తీసుకొనుటకు ప్రయత్నించవలెను. అతుకులు తప్పనిదో అవి చేయుట ముఖ్యము. అట్లు చేయకుండే చేసినవో, ఏరియల్ గాలికి ఆడినప్పుడు Loose Cnotact వచ్చి, రేడియోలో "కరకర" శబ్దములు పుట్టించును. ఏరియల్, లీడిన్‌కు అతుకులే కుండా వేయుట చాలా ముఖ్యమైన విషయము.

ఏరియల్ ఏదిక్కుకు వుండవలెను?

ఏరియల్ ఏదిక్కుకు వుండవలెను? ఏరియల్ దిక్కునిర్ణయించుట సులభసాధ్యముగాను, కారణము, అన్నిదిక్కులనుండి సమానముగా రేడియో Signal గ్రహించుశక్తి వక్క ఏరియల్‌కు కలదు. గాని ఇది ఎక్కువగా ఉపయోగములో లేదు. ఎందుచేత నవగా ఏరియల్‌లో Signal Strength చాలా తక్కువ.

మామూలుగా Inverted L ఏరియల్ ఉపయోగములో నున్నది. ఈ Inverted L ఏరియల్ లీడిన్ వచ్చు దిక్కుగల అన్ని రేడియోస్టేషనులు ఎక్కువ Signal Strag ను గ్రహించును. ఈదిక్కు Effect Medium Ulauce Stations కు ఎక్కువ. కనుక మీరు ఏమీడియం "వేవ్‌స్టేషను బాగా వినవలెనని వున్నదో ఆస్టేషను దిక్కుకు లీడిన్ Side of the Aarial "point" చేయునట్లు చేయవలెను. Short Wave కు Direction effect అంతగా లేదు.

పరిసరములు

ఏరియల్ చుట్టుపట్ల వున్న చెట్లను, Electric Mains, Power Lines కు సాధ్యమైనంత దూరములో నుంచవలెను. Electric Power Lines కు దగ్గరగా నున్న యెడల మీ ఏరియల్ ఆ Power Lines కు Right Angle లో వేయవలెను. అట్లు చేయుటవల్ల Power Line నుండి వచ్చే శబ్దములు చాలాభాగము అణుచును. చుట్టూ చెట్లు ఎక్కువగా నున్న ఎడల ఏరియల్‌ను ఆ చెట్లు మరుపరచునట్లు వేయకూడదు. వాటిని ఎత్తుగా వేయవలెను. ఈ చెట్లు ఏరియల్ గ్రహించిన Singnal ను అణచివేయు గుణము కలదు.

ఏరియల్ తీగరకములు

ఏరియల్‌కు పనికివచ్చు తీగలు చాలా రకములు కలవు 7/22 రాగితీగ ఏరియల్‌కు చాలా మంచిది. వుత్త రాగితీగకన్న Enamel Insulated కాని Mearte proo insulated తీగ గాని మంచిది. వుత్త రాగితీగమాదిరి. ఇది పచ్చ పట్టి చెడిపోదు. 7/22 గేజికన్న పన్నెనిమిదీగ వేయుటవల్ల Signal Strength చాలా తగ్గును.

ఎర్త్

అనగా భూమిలోనుండి తీసికొను తీగ. ఈ ఎర్త్‌తీగ రేడియోకు ఎంత దగ్గరగా నున్న అంత మంచిది. మంచి ఎర్త్ కావలెనన్న 8 అడుగులు చదరము గల రాగి రేకుకు, పైమూలలుగా తీగను (16 gauge) తీగలను చేసి, 4 లేక 5 అడుగుల లోతు భూమిలో పాతి పెట్టవలెను. ఈ రాగిరేకు పాతిపెట్టునప్పుడు దానిక్రింద కొంచెము మెత్తటి బొగ్గు కొంచెము పుప్పచేయవలెను వీలైనచో అప్పుడప్పుడు ఈ ప్రదేశము తడుపుతూ వుండవలెను. ఎర్త్ తీగపొడవు 20 అడుగులకన్న ఎక్కువగా నుండుట మంచిదికాదు.

ఇంటిలోని నీళ్లకుళాయికూడా మంచి ఎర్త్ కు Connectionకు పనికివచ్చును. ఆ కుళాయి బాగా శుభ్రపరచి దానికి Earth Charges కలించి దానినుంచి తీగ (16 Cauge) తీసుకొనివచ్చును. ఇంతవరకు ఏరియల్, ఎర్త్ ఎట్లా వుండవలెనో "శాంతి" చెప్పుటకు వీలులేదు. ఒక్కొక్కచోట ఒక్కొక్కమాదిరిగా నుండును. కనుక చోటునుబట్టి మార్పులు చేయవలసివచ్చును.

లవోలుకు హిట్లరు ఒత్తిడి

18-నుంచి 40 సం॥ వయస్సుగల ఫ్రెంచి వారిందరికీ ఎట్టిపరతూ లేకుండా జర్మనీకి పంపాలనీ రష్యాప్రతికూల ఒప్పందికలో ఫ్రాన్సు చేరాలనీ మాన్సూర్ లవాలను హిట్లరు కోరినట్లు తెలుస్తున్నది.

వేదపాఠశాల

ఒంగోలు వేదపాఠశాల కమిటీవారి కృషి ఫలితంగా ఒంగోలులో కొత్తగా నిర్మించిన వేదపాఠశాల ధర్మప్రారంభోత్సవం జరిగింది.

రీటా
తలవెంట్రుకలను వెంచును
రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును. వేనకవేలువాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు. రీటా ప్రతి చోట దొరకును వెల సీసా 14 అణాలు.

రీటా
హెయిర్ టానిక్

మదనమంజరి
ధాతుక్షీణత, నులబద్ధకము స్వప్నస్ఖలితము, వీటికి ఉత్కృష్టమైన గుణమునియిచ్చును. ఇది రక్తమును, వీర్యమును అధికపఱచి దేహమునకు ఉత్సాహమును కలిగించును. 40 మాత్రలుగల డబ్బీ రూ. 1/-

రమణ విలాసిని
వీర్యమును గట్టిపరచి, ధారణశక్తిని వృద్ధిచేసి ఎల్లరకును సంభోగములో తృప్తిని కొందించు పరమఔషధము. వెల రు1/-

మదనమంజరి ఫార్మసీ, 184 చైనాబజారు, మద్రాసు.
పాంకొల్లు:—శ్రీంగే బ్రేదింగ కంపెనీ.
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.
కిర్లంపూడి:—పి. యస్. కర్త అండ్ కో.
ఎలమంచిలి:—ఎ. బి. కర్త అండ్ కో.
భీమవరము —తేలప్రోలు నారాయణమూర్తి అండ్ సన్సు.

ప్రకటన
మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహితి కయిరా గ్రంథములు మాదగ్గర - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.

వామన్ గోపాల్‌గారి
అయోడెజ్డు
సరసపరిల్లా
రక్తమునుపరిశుభ్రపరచు
దివ్యౌషధము



Dr. Gowtamarao Kesheo & Son.,
Thakurdwar BOMBAY 2.

కుష్టు, బొల్లి వగైరా
మేహమున్నలు, ఫిరంగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స : క్యాటలాగు ఉచితము, జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

= మెక్‌సోల (రిజిస్టర్డు) =
ఎంతటివారైనను నిరుత్సాహపడకుండ ఒకరోజుకి ఒకసారి వుపయోగించుచు నర్మవిరోధమునకు గ్యారంటీ. పోస్టేజితో సహా రు. 2-8-0 బాబులు ఆంగ్లములో వ్రాయుడు.
Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.

FREE
Start independent and paying business of your own with little capital, valuable literature free. 9 (2-79)
Monthly Suraj No. 8, Lahore.

బయో - టోన
మీబిడ్డల ఆరోగ్యమునకు
దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 1-8-0. తపాలాఖర్చు అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.
ROY & COMPANY.,
Princess Street, Bombay.2.



కార్మికులకుగాను యీ గడియారం తయారుచేశాము
ది "డర్బీ"
16" సైజు దృఢమైన, దమ్మకమైనది. కీలు ఇనప్ పాటి, నిక్కిల్ పిన్నీకోసు రూ. 2/-
రోమన్ నల్ల అరబిక్ అంకెలు గలది. అదే ధర.
గడియారాలకి యెక్కువ ఖర్చుపెట్టలేని స్థితిలోనుండి పరిశ్రమైన పైమనూపించు గడియారం అవసరమైన కార్మికులకు "డర్బీ" పేరుగడియారం కొనుక్కొనడం శ్రేయస్కరం. అది నిర్మాణంలోనూ, పనితనములలోను లోపాలేని సుప్రసిద్ధమగు వెస్టెండు గడియారం. దీనిలో పొందుపఱచిన యంత్రం మన్కిలి దృఢమైనది. ఎంత మొరటుగా వాడినాగాని పరిశుభ్రపరుచుటకు తయారుచేయబడినది. డర్బీలను కొనండి. మీకు చెప్పించేశారకు ప్రత్యక్షమైన గడియారాన్ని పొందగలరు.
వెస్టెండు వాచ్ కంపెనీ, బాంబాయి - కలకత్తా.
WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

Printed & Published by S Sambhu Prasad, at Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras.